ప్రజాశక్తి
మంగళవారం 18 ఏప్రిల్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

గృహనిర్మాణ పనుల్లో గణనీయమైన పురోగతి

అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గృహనిర్మాణ పనులలో గణనీయమైన పురోగతి కనిపించాలని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన హౌసింగ్. డి.ఆర్.డి.ఏ., మెప్మా అధికారులతో కలెక్టరేట్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డివిజన్లు, అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల వారీగా ఇళ్ల నిర్మాణ పురోగతిపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఉగాది నాటికి కేటాయించిన లక్ష్యంలో 93 శాతం పూర్తి అయినట్లు అధికారులు ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. ముఖ్యంగా స్టేజ్ కన్వర్షన్ (తదుపరి దశకు చేరడం) పనులలో వచ్చే వారంలోగా 50 శాతానికి పైగా పురోగతి ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఇళ్ల పట్టాలు పొందిన వారు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉంటే నిర్మాణ పనులు చేపట్టేందుకు అవసరమైన ఆర్థిక సహాయం ఇప్పించాలని డి.ఆర్.డి.ఏ, మెప్మా అధికారులను ఆదేశించారు. ఈ వివరాలను యాప్‌లో నమోదు చేయడంతో పాటు ఈ డబ్బులను ఇళ్ల నిర్మాణాలకే ఖర్చు చేసేలా పర్యవేక్షించాలని ఆయన స్పష్టం చేశారు. మిరప, పొగాకు పనుల కోసం వలస వెళ్లిన వారు కూడా స్వగ్రామాలకు వస్తున్నారని, ఆసరా నిధులు కూడా వారి బ్యాంకు ఖాతాలలో జమ అయినందున ఇళ్ల నిర్మాణాలు వేగంగా చేపట్టేలా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంలో జాప్యం చేస్తున్న వారి పట్టాలను రద్దు చేయాలని చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేని వారిని గుర్తించి ఆప్షన్-3 క్రింద నిర్మాణ ఏజెన్సీలతో ఈ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో హౌసింగ్ పి.డి. పేరయ్య, డి.ఆర్.డి.ఏ. పి.డి. బాబూరావు, మెప్మా పి.డి. రవికుమార్, హౌసింగ్ ఈ.ఈ.లు, డి.ఈ.ఈ.లు, ఏ.ఈ.ఈ.లు, ఏ.పి.ఎం.లు పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో.. టెన్షన్..టెన్షన్..

చికిత్స పొందుతున్న దళితుడు

- ఆర్చి నిర్మాణ విషయంలో ముదిరిన వివాదం
- ఆదివారం రాత్రి పోలీసుల సమక్షంలోనే దళితులపై పెత్తందారుల దాడి
- ఐదుగురు దళితులతో పాటు సిఐ, హోంగార్డుకు గాయాలు
- శాంతియుతంగా సమస్యను పరిష్కరించేందుకు మంత్రి సురేష్ యత్నాలు
- 144 సెక్షన్ అమలు

పడగొట్టిన పిల్లర్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో పరిస్థితులు ఉత్కంఠభరితంగా మారాయి. ఆర్చి నిర్మాణ విషయంలో వివాదం ముదరడంతో దళితులపై పెత్తందారులు పోలీసుల సమక్షంలోనే దాడికి తెగబడ్డారు. రాళ్ల వర్షం కురిపించారు. ఈ దాడిలో ఐదుగురు దళితులతో పాటు సిఐ, హోంగార్డుకు గాయాలయ్యాయి. పరిస్థితులను చక్కదిద్దేందుకు పోలీసులు భారీ సంఖ్యలో మొహరించారు. పట్టణంలో 144 సెక్షన్ విధించారు. ఇద్దరి మధ్య రాజీ కుదిర్చి.. ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ రంగంలోకి దిగారు. ఇరు వర్గాలతో ఆయన మాట్లాడారు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించేలా కృషి చేస్తున్నారు. అయినా.. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

పట్టణంలో ఇజ్రాయేలుపేట దళితులు వారి దళితవాడకు వెళ్లే ప్రధాన రహదారి ముందు ఆర్చి నిర్మించుకునేందుకు పిల్లర్లు వేసే పనిని ఆదివారం రాత్రి ప్రారంభించారు. దీంతో పెత్తందారులు పోలీసుల ఎదుటే దళితులపై ఘర్షణకు దిగారు. పిల్లర్ బాక్సులను తొలగించారు. రాళ్ల వర్షం కురిపించారు. దీంతో సిఐ మారుతీకృష్ణ, హోంగార్డు హిదయతుల్లాతో పాటు ఐదుగ్గురు దళితులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చేర్పించారు. చికిత్స అందిస్తున్నారు. యర్రగొండపాలెం పట్టణంలో పరిస్థితి చేయి దాటిపోయే ప్రమాదం ఉందని ఎస్పై జి కోటయ్య మండల మెజిస్ట్రేట్ కె.రవీంద్రారెడ్డికి విన్నవించారు. దీంతో రవీంద్రారెడ్డి అర్ధరాత్రి నుంచే యర్రగొండపాలెం పట్టణంలో సాధారణ స్థితి నెలకొనే వరకు ▶ 3లో

మాట్లాడుతున్న మంత్రి సురేష్

నత్తనడకన నిర్మాణాలు

- నిలిచిన ప్రభుత్వ భవనాల కట్టడాలు
- ఏడాది కాలంగా బిల్లులు రాని వైనం
- దిక్కుతోచని స్థితిలో అధికార పార్టీ నేతలు
- పెండింగ్‌లో ఉన్న బిల్లులు రూ.22 కోట్లు

చీరాల మండలం, విజయనగర్ కాలనీలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణాలు అత్యధికం అసంపూర్తిగా నిలిచిపోయాయి. గ్రామ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిన రాష్ట్రప్రభుత్వం రెండేళ్ల క్రితం గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్‌క్లినిక్‌లు, బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్‌లు, డిజిటల్ లైబ్రరీల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. సచివాలయాల వారీగా భారీఎత్తున ప్రభుత్వ భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. అత్యధిక శాతం అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నేతలు ఈ భవనాల నిర్మాణానికి పూనుకున్నారు. భవన నిర్మాణాలకు చేసిన వ్యయంలో సగం బిల్లులు మాత్రమే ఏడాది క్రితం మంజూరయ్యాయి. ఏడాది తర్వాత బిల్లులు రాకపోవడంతో నిర్మాణాలన్నీ నిలిపేశారు.

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పనులకు శ్రీకారం చుట్టింది. టిడిపి ప్రభుత్వ హయాం చివరికాలంలో చేపట్టిన పలు పనులకు సంబంధించిన బిల్లులను వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలుపుదల చేసింది. అప్పటికే ఇబ్బందుల్లో ఉన్న పాత కాంట్రాక్టర్లు ఎవరూ ప్రభుత్వ భవనాల నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రాలేదు. గ్రామాల్లో ఈ భవన నిర్మాణాలు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో అత్యధిక శాతం అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నేతలు ఈ భవనాల నిర్మాణానికి పూనుకున్నారు. తమ వద్ద ఉన్న సొమ్ముతో పాటు వడ్డీకి అప్పులు తెచ్చి.. నిర్మాణాలు ప్రారంభించారు. కొందరు పునాదుల నుంచి బేస్‌మెంట్ వరకు పనులు చేశారు. కొందరు పూర్తిగా గోడల వరకు నిర్మాణాలు చేశారు. ఆర్థికస్తోమత ఉన్నవారు శ్లాబులు కూడా వేశారు. కానీ బిల్లుల మంజూరులో విపరీత జాప్యం చోటు చేసుకుంది. ఒక్కొక్కరు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు భవన నిర్మాణాలకు ఖర్చు చేస్తే వారికి అరకొర బిల్లులు మాత్రమే వచ్చాయి. భవన నిర్మాణాలకు చేసిన వ్యయంలో సగం బిల్లులు మాత్రమే ఏడాది క్రితం మంజూరయ్యాయి. దీంతో రెండో బిల్లు వచ్చాక పనులు చేద్దామని అత్యధికులు పనులు నిలిపివేశారు.

గడిచిన ఏడాదికాలంగా బిల్లులు మంజూరు కాకపోవడంతో భవన నిర్మాణాలు చేపట్టిన వారు అర్ధాంతరంగా పనులు నిలిపివేశారు. ఇప్పటివరకు ఒక్క బిల్లు మాత్రమే వచ్చినట్లు ఈ పనులు చేపట్టిన వారు చెబుతున్నారు. రెండో బిల్లు అన్నా వస్తే తిరిగి పనులు ప్రారంభించేందుకు వారు సిద్ధంగా ఉన్నారు. దీంతో పాటు పనుల్లో తీవ్ర జాప్యం వల్ల నిర్మాణ వ్యయం పెరిగింది. ▶ 3లో

జిల్లాలో మంజూరయిన	
ప్రభుత్వ భవనాలు	- 1,195
వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నవి	- 834
మొదలు కానివి	- 196
పూర్తయినవి	- 165

రేపటి నుంచి 'పది' మూల్యాంకనం

విధులకు గైర్హాజరైతే శాఖాపరమైన చర్యలు: డిఇఓ

ప్రజాశక్తి-బాపట్ల

మూల్యాంకనం కోసం తెచ్చిన టేబుళ్లు

జిల్లాల పునర్విభజనతో పదో తరగతి పరీక్షలు కొత్త జిల్లాల ప్రాతిపదికన నిర్వహించారు. ఏప్రిల్ 3 నుండి 17 వరకు నిర్వహించిన పదో తరగతి పరీక్షల మూల్యాంకనాన్ని బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో నిర్వహిస్తారు. ఈ నెల 19 నుండి 29 వరకు ఇక్కడ నిర్వహించే మూల్యాంకన శిబిరానికి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పి.పార్వతి క్యాంప్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారు. ఈ ఏడాది అన్ని సబ్జెక్టుల్లో లక్షా 70 వేలా 880 జవాబు పత్రాలను మూల్యాంకనం చేస్తారు. ఇందుకోసం 178 చీఫ్ ఎగ్జామినర్లు, 534 అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 193 స్కిల్ అసిస్టెంట్లను నియమించారు. వీరికి ఇప్పటికే విధివిధానాలతో కూడిన ఆర్డర్ కాపీలను అందజేశారు.

ఉపాధ్యాయులు డుమ్మా కొడితే చర్యలు..

సరైన కారణాలు లేకుండా మూల్యాంకన విధులకు గైర్హాజరైతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని బాపట్ల డిఇఓ పివిజె.రామారావు హెచ్చరించారు. విద్యాశాఖ ఆదేశాల ప్రకారం మూల్యాంకన విధులకు కేటాయించిన ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తక్షణమే మూల్యాంకన విధులకు హాజరయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

చందవోలులో 'మీ మాట నా బాట'

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం

ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు టిడిపి ఇన్‌ఛార్జి వేగేసిన నరేంద్ర వర్మ తెలిపారు. మండల పరిధిలోని చందోలు గ్రామంలో మీ మాట నా బాట కార్యక్రమాన్ని సోవ ఎవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ గడపగడపూ వెళ్లి ప్రజలతోమాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు చీరలు అందించి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం గురించి వివరిస్తున్నారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఇలా ప్రతి ఒక్కరినీ కలవటం ఎంతో ఆనందం గా ఉంది అన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో మైనారిటీల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షుడు ఖాసీం, మీరా, నిజాం, క్లస్టర్ ఇన్‌ఛార్జి శంకర్ రెడ్డి, సైదా,వెంకట్రావు, గ్లోరి పాల్గొన్నారు.

మీమాట నాబాటలో నరేంద్ర వర్మ

పోలీసుల తీరు దారుణం : జనసేన

ప్రజాశక్తి బాపట్ల

మండల పరిధిలోని యాజలి గ్రామంలో చోటు చేసుకున్న ఫ్లెక్సీల రగడలో జనసేన నాయకుల పట్ల పోలీసుల వ్యవహరించిన తీరుపై గుంటూరు ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ మండి పడ్డారు. జనసేన పార్టీ కార్యాల యంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెంకట శివన్నారాయణ మాట్లాడారు. యాజలి గ్రామంలో పుట్లమ్మ తిరునాళ్ల సందర్భంగా జనసేన పార్టీ కార్యకర్త వెంకటాద్రి సందర్శకులకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ ఫ్లెక్సీని వైసిపి నాయకుడు జన పార్టీ కార్యకర్తలను హెచ్చరించినట్లు తెలిపారు. ఇంతలోనే జనసేన కార్యకర్తను పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు తెలిపారు. అదేమని అడిగితే తిరునాళ్ల సందర్భంగా గ్రామంలో శాంతి భద్రతల దష్ట్యా ముందు జాగ్రత్తగా బైండోవర్‌గా చేసుకొనేందుకు తీసు కొచ్చినట్లు పోలీసులు తెలిపారన్నారు. వైసిపి నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే పోలీసులు పట్టించుకోలేదని తెలిపారు. జనసేన నాయకులకు ఒక న్యాయం, వైసిపి నాయకులకు ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో మామిడాల రామాంజనేయులు, ఆరమల్ల సుజిత్, ఇక్కుర్తి వెంకటాద్రి, ఆసిఫ్, కోసనా జగదీష్, గోగాన ఆదిశేషు, దేవిరెడ్డి శ్రీనివాసరావు, ఇమ్మడశెట్టి సురేష్, నాగరాజు పాల్గొన్నారు.

కుర్చీలు బహూకరణ

పొన్నలూరు : మండల పరిధిలోని మాలెపాడు గ్రామంలోని కెజిబివిలో 10వ తరగతి చదువుతున్న మూలెవారిపల్లెకు చెందిన ఉండ్రాళ్ళ వెన్నల తండ్రి ఉండ్రాళ్ళ కొండయ్య 10 కుర్చీలు, చెంచుపాలెం గ్రామానికి చెందిన అనిల్‌కుమార్ తండ్రి గూదె ప్రసాద్ 10 కుర్చీలు మాలెపాడు గ్రామ సర్పంచి సిరిగిరి శ్రీదేవి, గోపాల్‌రెడ్డి సమక్షంలో పాశాలకు సోమవారం బహూకరించారు.

మజ్జిగ పంపిణీ

బాపట్ల : స్పందన కార్యక్రమంలో అర్జీలు ఇచ్చేందుకు కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బిస్కెట్లు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

COURT NOTICE
(దావా సమను)
IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE TENALI
OS 140/2023

Between:
Bhimavarapu Seshi Reddy ...Plaintiff
Vs
Alumolu Vijaya Lakshmi ...Defendant
To,
Alumolu Vijaya Lakshmi
W/o Ramesh Reddy,
R/o. Vijaya Lakshmi Tiles and Marbles,
Near Bhaskara Theater, Main Road,
Cherukupalli(V)& (M), Now R/o. Inturu (V),
Amruthaluru(M), Bapatla District.

పై నంబరు దావాలో మీరు కోర్టు ద్వారాన్నూ, Postal ద్వారాన్నూ నోటీసులు పంపిననూ తీసుకొనక కావలయునని కాలయాపన చేసినందున, శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది.2-5-2023వ తేదికి పై కోర్టులో వాయిదా వున్నది. సదరు తేది ఉదయం 10-30ని॥ మీరు గాని, మీ ప్లీడరు గారు గాని పై కోర్టులో వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడును.
వాయిదా:2-05-2023

Shaik Firoz Basha,
పిటీషనరు వాది తరపు అడ్వకేట్,
తెనాలి, 9293052501.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం:96/2020

తానిగుండాల తిరుపతమ్మ ...వాది
వర్సెస్
వెన్న రామలక్ష్మమ్మ మరియు ఇతరులు ..ప్రతివాదులు
టు,
(10వ ప్రతివాది)
గంటా సుబ్బమ్మ, భర్త నరసయ్య,
తండ్రి లేట్ వెంకటయ్య, హనుమంతునిపాడు గ్రామం మరియు హనుమంతునిపాడు మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

పై దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేదీ:20-04-2023న ఉదయం 10:30 గంటలకు పై వారి కోర్టులో మీరు గాని, మీ తరపు లాయర్ గారి ద్వారా గాని వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలెను. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 20-04-2023
పొదిలి **ఇట్లు**
తేది:17-04-23 **బొమ్మరాజు సురేష్ కుమార్,**
అడ్వకేట్,
పొదిలి గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా, సెల్ :9866280305.

కోర్టు వారి సమన్లు
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి అద్దంకి వారి కోర్టులో
OS NO 23/2019

బిట్వీన్:-
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అద్దంకి,
ఎడిబి బ్రాంచ్ తరపున మేనేజర్ గారు ... వాది
మరియు
1. బత్తుల లోకేశ్వరరావు ... ప్రతివాది
టు:
బత్తుల లోకేశ్వరరావు తండ్రి శేషయ్య పమిడిపాడు కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.

ప్రతి వాది అయిన మీపై వాది అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అద్దంకి ఎడిబి బ్రాంచ్ వారు తమ బాకీ రాబట్టుకొనుటకు, మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి అద్దంకి వారి కోర్టులో OS No: 23/2019 దావా వేయగా ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు దావా సమన్లు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున తేది 20.4.2023న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేక మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

అద్దంకి **ఇట్లు**
తేది 16.4.23 **నాదెండ్ల దశరథ రామయ్య,**
వాయిదా తేది 20.4.23 **వాదితరుపు అడ్వకేట్,**
అద్దంకి.

COURT NOTICE
(or 38 R5 Notice)
IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE TENALI
IA 310/2023 in OS 140/2023

Between:
Bhimavarapu Seshi Reddy
...Petitioner/Plaintiff
Vs
Alumolu Vijaya Lakshmi
...Respondent/Defendant
To,
Alumolu Vijaya Lakshmi
W/o Ramesh Reddy,
R/o. Vijaya Lakshmi Tiles and Marbles,
Near Bhaskara Theater, Main Road,
Cherukupalli(V)& (M), Now R/o. Inturu (V),
Amruthaluru(M), Bapatla District.

పై నంబరు దావాలో మీ తాలూకు చెరుకుపల్లి సబ్.రి.డి.ఇంటూరు గ్రామ పరిధిలోని 11వ బ్లాకు సమీప డోర్ నెం.42 కు ఉత్తరంన గల 222 చ॥గ నివేశన స్థలంను జప్తు చేయుటకు గాను యీ దావా వాది మీపై or 38 R5 పిటీషన్ను దాఖలు చేయగా మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేసినందున పై కోర్టువారి ఆర్డరు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది.2-5-2023వ తేదికి పై కోర్టులో వాయిదా వున్నది. సదరు తేది ఉదయం 10-30ని॥ మీరు గాని, మీ ప్లీడరు గారు గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా:2-05-2023

Shaik Firoz Basha,
పిటీషనరు వాది తరపు అడ్వకేట్,
తెనాలి, 9293052501.

COURT NOTICE
(or 38 R5 Notice)
IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE TENALI
IA 309/2023 in OS 139/2023

Between:
Bhimavarapu Seshi Reddy
...Petitioner/Plaintiff
Vs
Alumolu Vijaya Lakshmi
...Respondent/Defendant
To,
Alumolu Vijaya Lakshmi
W/o Ramesh Reddy,
R/o. Vijaya Lakshmi Tiles and Marbles,
Near Bhaskara Theater, Main Road,
Cherukupalli(V)& (M), Now R/o. Inturu (V),
Amruthaluru(M), Bapatla District.

పై నంబరు దావాలో మీ తాలూకు చెరుకుపల్లి సబ్.రి.డి.ఇంటూరు గ్రామ పరిధిలోని 0.33 సెంట్లు మాగాణి భూమిని జప్తు చేయుటకు గాను యీ దావా వాది మీపై or 38 R5 పిటీషను దాఖలు చేయగా శ్రీ కోర్టు వారి ద్వారా, Postal ద్వారా మీకు జప్తు Notice పంపిననూ తీసుకొననందున, శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది.2-5-2023వ తేదికి పై కోర్టులో వాయిదా వున్నది. సదరు తేది ఉదయం 10-30ని॥ మీరు గాని, మీ ప్లీడరు గారు గాని పై కోర్టులో వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున దావా జప్తు పిటీషను తీర్మానించబడును.
వాయిదా:2-05-2023

Shaik Firoz Basha,
పిటీషనరు వాది తరపు అడ్వకేట్,
తెనాలి, 9293052501.

COURT NOTICE
(దావా సమను)
IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE TENALI
OS 139/2023

Between:
Bhimavarapu Seshi Reddy ...Plaintiff
Vs
Alumolu Vijaya Lakshmi ...Defendant
To,
Alumolu Vijaya Lakshmi
W/o Ramesh Reddy,
R/o. Vijaya Lakshmi Tiles and Marbles,
Near Bhaskara Theater, Main Road,
Cherukupalli(V)& (M), Now R/o. Inturu (V),
Amruthaluru(M), Bapatla District.

పై నంబరు దావాలో మీరు కోర్టు ద్వారాన్నూ, Postal ద్వారాన్నూ నోటీసులు పంపిననూ తీసుకొనక కావలయునని కాలయాపన చేసినందున, శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది.2-5-2023వ తేదికి పై కోర్టులో వాయిదా వున్నది. సదరు తేది ఉదయం 10-30ని॥ మీరు గాని, మీ ప్లీడరు గారు గాని పై కోర్టులో వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడును.
వాయిదా:2-05-2023

Shaik Firoz Basha,
పిటీషనరు వాది తరపు అడ్వకేట్,
తెనాలి, 9293052501.

నోటీసు
మహారాజశ్రీ ఫ్యామిలీ కం. 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు ఒంగోలు
I.A.No.1098/2022,
I.A.No.1099/2022, I.A.No.1100/2022 in O.S.No.24/2019

Between:
మన్నం చంద్రశేఖర్. ...పిటిషనర్/వాది
మరియు
యనమదల సాంబశివరావు (Died) మరియు
2 ఇతరులు. ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
To
3వ రెస్పాండెంటు చిరునామా:
పైడి జయశ్రీ, W/o. పైడి శ్రీనివాసరావు
D/o. యనమదల సాంబశివరావు,
Door No 6-263, Plot no.4. SBI Colony,
నవభారత్ బిల్డింగ్ ఎదురుగా, కర్నూలు రోడ్,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై తెలుపబడిన దావా యందు వాది, 1వ ప్రతివాది పై Specific Performance దావా వేయగా దావా విచారణ నిమిత్తం ఉండగా ప్రతివాది కరోనా వ్యాధి కాలమందు మరణించియున్నాడు. దరిమిలా, దావా విచారణ సమయమందు విచారించగా ప్రతివాది మరణించినట్లు తెలుసుకొని ప్రతివాది యొక్క వారసులుగా 2 మరియు 3 ప్రతివాదులను వారసులుగా చేర్చుటకు శ్రీ కోర్టు వారి యందు పిటిషన్స్ దాఖలు చేయడమైనది. వారసులుగా చేర్చుటకు పిటిషన్ దాఖలు చేయడంలో ఆలస్యమైనందులకు గాను I.A.No.1098/2022 ను, దాఖలు చేయడంలో ఆలస్యమైనందును Abatement ను రద్దు పర్చుటకు గాను I.A.No. 1099 /2022 పిటిషన్‌ను, ప్రతివాది యొక్క వారసులుగా 2 మరియు 3 రెస్పాండెంట్సును వారసులుగా చేర్చుటకు I.A.No. 1100/2022 పిటిషన్ దాఖలు చేయడమైనది. తదుపరి కోర్టు వారి ఉత్తర్వుల మేరకు 2 మరియు 3 రెస్పాండెంట్సునకు నోటీసులు కోర్టు ద్వారా పంపియున్న దరిమిలా 2వ రెస్పాండెంటు వకీలును కూడా పెట్టుకొనియున్నారు. 3వ రెస్పాండెంట్ నకు పలుమార్లు నోటీసులు పంపియున్ననూ జారీ కానందున, 3వ రెస్పాండెంటునకు పేపరు ప్రకటన ద్వారా నోటీసు తెలియపర్చుటకు శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. కావున పై తెలుపబడిన 3వ రెస్పాండెంట్, ఈ పేపరు ప్రకటనను నోటీసుగా భావించి తేది.27.04.2023 న ఉ॥ 10:30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి సమక్షమందు స్వయంగా కాని వకీలు ద్వారా కాని హాజరు కావలయును లేనిచో పరోక్షముగా తీర్మానింపబడుదురు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఒంగోలు,
తేది. 17-04-2023 **ఇట్లు**
పిట్టల లక్ష్మయ్య, బి.కాం., బి.యల్., అడ్వకేట్,
ఒంగోలు-523002, ప్రకాశం జిల్లా,
ఫోన్ : 9848835099

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కమ్ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No.2043/2022 మరియు
A.S.No. 135/2022

పేర్ని సుబ్బారావు మరియు ఇంకొకరు ...పిటిషనర్స్
వర్సెస్
పేర్ని నాగరత్నం (లేటు) మరియు ఇతరులు
...Respondents
To
ఆర్ 2:
పేర్ని సీతారామాంజనేయులు, తండ్రి సుబ్బారావు,
కారంచేడు గ్రామం & మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు ఐ.ఎ. నెం. 2043/2022 మరియు ఎ.ఎస్.135/2022 లో మీరు 2వ రెస్పాండెంట్ అయియున్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం ప్రజాశక్తి డైలీ పేపరు బాపట్ల జిల్లా ఎడిషన్లో పబ్లికేషన్ ద్వారా మీకు తెలియపరచుటకు అర్డరు వేసినారు. మీరు ఈ ప్రకటనను చూసిన పిదప తేది: 24-04-2023న ఉదయం 10:30 గం॥లకు మీరు గానీ, మీ తరఫున లాయరు గానీ కోర్టువారి ఎదుట హజరై మీకు పై తెలిపిన ఐ. ఎ మరియు ఎ.ఎస్ ను అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన ఐ.ఎ. మరియు ఎ. ఎస్ ను కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఒంగోలు,
తేది 17-04-2023 **ఇట్లు**
పంగులూరి గోవిందయ్య,
వాది తరఫున న్యాయవాది,
ఒంగోలు.

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 210/2021

తాడిబోయిన తిరుపతయ్య ... వాది
వర్సెస్
రావిపాటి వరమ్మ
మరియు వగైరాలు ... ప్రతివాదులు
నోటీసు
టు,
D2. రావిపాటి సంజీవ, భర్త లేట్ **మాల్యాద్రి,**
D3. రావిపాటి భార్గవి, తండ్రి లేట్ **మాల్యాద్రి,**
(మైనర్ అయినందువలన ఆమె గార్డియన్ మదర్ రావిపాటి సంజీవ 2nd ప్రతివాది) ప్రతివాదులు 2 మరియు 3 చిరునామా చెన్నిపాడు గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని పరిహారం డిక్రీ కోరి మీ మీద వాది దాఖలు చేసియుండుట వలన మీరు స్వయంగా గానీ, మీ నుంచి సంపూర్ణంగా సంజాయిషీ పొందిన లాయరు ద్వారా గానీ సదరు దావా ప్రత్యుత్తరములు చెప్పగలందులకు **తే20-04-2023 దిన** వాయిదా వేయబడియున్నది. కావున పైతేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ వ్రాతమూలకంగా తెలుపుకొన వలసినదిగా మిమ్ము ఆదేశించడమైనది. పై తేదీ యందు నీవు హాజరు కాని యెడల మీ పరోక్షమందు పై దావా తీర్మానించెదరు.

వాయిదా: 20-04-2023

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి.గోపాలకృష్ణమూర్తి
వాదితరపు న్యాయవాది, కందుకూరు

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 668/2021
O.S.No. 210/2021

తాడిబోయిన తిరుపతయ్య ... పిటిషనరు / వాది
వర్సెస్
రావిపాటి వరమ్మ
మరియు వగైరాలు ... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
నోటీసు
టు,
R2. రావిపాటి సంజీవ, భర్త లేట్ **మాల్యాద్రి,**
R3. రావిపాటి భార్గవి, తండ్రి లేట్ **మాల్యాద్రి,**
(మైనర్ అయినందువలన ఆమె గార్డియన్ మదర్ రావిపాటి సంజీవ 2nd ప్రతివాది) ప్రతివాదులు 2 మరియు 3 చిరునామా చెన్నిపాడు గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లోని పరిహారం అటాచ్‌మెంట్ బిఫోర్‌జడ్జిమెంట్ కోరి మీ మీద పిటిషన్ దాఖలు చేసియుండుట వలన మీరు స్వయంగా గానీ, మీ నుంచి సంపూర్ణంగా సంజాయిషీ పొందిన లాయరు ద్వారా గానీ సదరు పిటిషన్ ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తే20-04-2023 దిన** పిటిషన్ వాయిదా వేయబడియున్నది. కావున పైతేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ వ్రాతమూలకంగా తెలుపుకొన వలసినదిగా మిమ్ము ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించెదరు.

వాయిదా: 20-04-2023

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి.గోపాలకృష్ణమూర్తి
వాదితరపు న్యాయవాది, కందుకూరు

యర్రగొండపాలెంలో టెన్షన్.టెన్షన్..

(మొదటిపేజీ తరువాయి)

144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. తాము ఎప్పుడో 20 ఏళ్ల నాడు ఆర్చి నిర్మాణం కోసం పిల్లర్లు వేశామని దళితులు చెబుతున్నారు. ఇప్పుడు ఆ స్థలంలోనే నిర్మాణం చేపట్టామని, నిర్దాక్షిణ్యంగా పిల్లర్లను ధ్వంసం చేశారని ఆరోపిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఇజ్రాయేలుపేట ఆర్చి నిర్మాణ స్థలం పరిసరాల్లో సోమవారం భారీగా పోలీసులను మొహరించారు. మార్కాపురం, దర్శి సబ్ డివిజన్‌ల పరిధిలోని సిఐలు, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు, మహిళా పోలీసులు యర్రగొండపాలెం చేరుకున్నారు. గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. యర్రగొండపాలెం పట్టణ ప్రజలు మాత్రం ఆర్చి నిర్మాణ వివాదం ఎలాంటి పరిస్థితులకు దారి తీస్తుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

సంయమనం పాటిద్దాం..

రాజీ చేసేందుకు మంత్రి సురేష్ యత్నాలు

'సంయమనం పాటిద్దాం.. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకుందాం' అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని ఇజ్రాయేలుపేట దళితులు వారి దళితవాడ ముందు ఆర్చి నిర్మించే విషయంపై దళితులకు, పెత్తందారులకు మధ్య వివాదం తలెత్తిన నేపథ్యంలో సోమవారం ఆ ఘర్షణకు సంబంధించి రెండు గ్రూపుల వారిని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ యర్రగొండపాలెంలోని తహశీల్దార్ కార్యాలయానికి పిలిపించారు. మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, మార్కాపురం డిఎస్పీ డాక్టర్ కిశోర్ కుమార్, ఇతర అధికారులు, స్థానిక నాయకుల సమక్షంలో రెండు వర్గాల మధ్యన సామరస్యంగా ఆర్చి నిర్మాణానికి దారి తీసే పరిస్థితులను కల్పించడానికి ప్రయత్నించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ ఇరువర్గాల మనోభావాలను పరిగణలోకి తీసుకొని ఎవరికీ ఇబ్బంది లేకుండా, ఎవరినీ అగౌరవ పరచకుండా సామరస్యంగా అందరికీ ఆమోద యోగ్యమైనటువంటి పరిష్కారాన్ని కనుగొనాలని శాంతియుత సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెత్తందారులు మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణం చేయదలచిన ప్రదేశంలో బోర్డు పెట్టుకొని, చర్చి దగ్గర ఆర్చి పెట్టుకొమని చెప్పారు. ఇజ్రాయేలుపేట దళితులు మాత్రం తాము పిల్లర్లు వేసిన చోట మాత్రమే తాము ఆర్చి నిర్మించుకుంటామని పేర్కొన్నారు. ఇరువురి మాటలు విన్న మంత్రి సురేష్ వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. వేరే వాళ్లు ఎవరూ కూడా దీనిని రాజకీయం చేయకూడదన్నారు. దీనిని ఆసరాగా తీసుకొని విభేదాలు సృష్టించకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ప్రశాంత వాతావరణాన్ని డిస్టర్బ్ చేయకుండా బయట వాళ్లు ఎవరూ లేకుండా, వారి ప్రమేయం లేకుండా సమస్యను ఇరువర్గాలు కలిసి శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఆ దిశగా మరొకసారి కూడా ఆర్చి నిర్మాణంలో మరలా ఒకసారి కూర్చొని మాట్లాడుకుందామన్నారు. ఇప్పటికే ఒక పరిష్కార మార్గం కనిపిస్తోందన్నారు. రెండు, మూడు రోజులు పాటు నిర్మాణ పనులు ప్రారంభించకూడదని తెలిపారు. ఇరువర్గాలు సమన్వయం పాటించాలని తెలిపారు. ఈ శాంతి సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, మార్కాపురం డిఎస్పీ డాక్టర్ కిశోర్ కుమార్, తహశీల్దార్ కె రవీంద్రారెడ్డి, ఇతర శాఖల అధికారులు, ఇజ్రాయేలుపేట దళిత వర్గం ప్రతినిధులు జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, మండల కో ఆప్షన్ సభ్యుడు సన్నెపోగు విజయకుమార్, కొర్రపోలు సుందరరావు, కొర్రపోలు జాన్‌వెస్లి, చేదూరి కన్నా, పెత్తందారుల వర్గం ప్రతినిధులు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, ఒంగోలు మూర్తిరెడ్డి, గూడా వెంకటరెడ్డి, గోపు వెంకటరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

వ్యక్తిపై గొడ్డలితో దాడి

ప్రజాశక్తి-మద్దిపూడి

పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తిపై మరో వ్యక్తి గొడ్డలి దాడితో దాడి చేసి గాయపరిచాడు. ఈ ఘటన మద్దిపూడి మండలం గార్లపేట పంచాయతీ పరిధిలోని సిద్దారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... సిద్ధారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గంగిరెడ్డి శివారెడ్డి గ్రామ సమీపంలోని మాకేరు నుంచి కనిగిరికి ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నాడు. అడ్డుకున్న గ్రామస్తులపై దాడికి పాల్పతున్నాడు. ఈ క్రమంలో సిద్దారెడ్డిపల్లి గ్రామంలో తాగునీరు కొళాయిలు ఏర్పాటు చేసుకునే విషయంలో మూలే సుబ్బారెడ్డి కుటుంబీకులు, శివారెడ్డి కుటుంబీకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో అక్రమ ఇసుక రవాణను మూలే సుబ్బారెడ్డి అడ్డుకున్నాడని కక్ష పెంచుకున్న శివారెడ్డి గొడ్డలితో సుబ్బారెడ్డిపై దాడి చేశాడు. దీంతో ఆయన గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని బంధువులు పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యంకోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. మద్దిపూడి ఎఎస్ఐ రవికుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుడు మూలె సుబ్బారెడ్డి ఫిర్యాదు మేరకు శివారెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దాడిలో గాయపడిన సుబ్బారెడ్డి

అగ్ని ప్రమాదంలో నాలుగు పూరిళ్లు దగ్ధం

ప్రజాశక్తి - పంగులూరు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో నాలుగు ఇళ్లు, ఓవరిగడ్డి వామి దగ్ధమయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని కోటపాడు దళిత కాలనీలో సోమవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. దళిత కాలనీకి చెందిన గొల్లపూడి చిన్న ఇంట్లో మధ్యాహ్న సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యింది. దీంతో మంటలు చెలరేగాయి. అనంతరం సమీపంలోని గొల్లపూడి సిలువ రాజు ,గొల్లపూడి రవి, మేడూరి అంజయ్య, గొల్లపూడి శిరోమణి కి చెందిన రేకుల షెడ్‌కు మంటలు వ్యాపించాయి. దీంతో ఇళ్లు పూర్తిగా కాలిపోయాయి. సమీపంలో నున్న గరికపూడి సామేలుకు చెందిన రెండు ఎకరాల వరిగడ్డి వామి కాలి బూడిదైంది. స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అద్దంకి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మండలను ఆర్పారు. అప్పటికే ఇళ్ళు పూర్తిగా కాలిపోయాయి. గొల్లపూడి చిన్న ఇంటిలో అరసవరు బంగారం, ఇంట్లోని టీవీ, ఇతర సామగ్రి పూర్తిగా కాలిబూడిదైంది. మేడూరి అంజయ్య ఇంట్లో బంగారు బుట్టలు, రూ.10 వేల నగదు, ఇతర సామగ్రి పూర్తిగా బూడిద పాలైంది. గరికిపూడి సామేలు రెండు రోజుల క్రితమే రెండు ఎకరాల వరిగడ్డిని రూ.30 వేలకు కొనుగోలు చేసి వామి వేసుకున్నాడు. అగ్ని ప్రమాదం మొత్తం సుమారు నాలుగు లక్షల మేర ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చునని అంచనా వేశారు. విఆర్‌ఒ విస్తర్ల బుల్లయ్య ఘటనా స్థలాన్ని నష్టం వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం అధికారి కె. సునీల్, లీడింగ్ ఫైర్ మాన్ పి. రామస్వామి ,ఫైర్ మాన్ మీరావలి, కోటేశ్వరరావు, డ్రైవర్ రమణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదంలో కాలి బూడిదైన పూరి గుడిసె

గుండ్లకమ్మలో దూకి వ్యక్తి ఆత్మహత్య

అద్దంకి : గుండ్లకమ్మ నదిలో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన అద్దంకి సమీపంలోని గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద సోమవారం చోటు చేసుకుంది. అద్దంకి పట్టణం లోని నంబూరుపాలెంకు చెందిన ఒంటెద్దు వెంకయ్య (36) బ్రిడ్జి పైనుంచి గుండ్లకమ్మ నది దూకి ఆత్మహత్య పాల్పడ్డాడు. ఎస్ఐ సమందర్‌వలి ఘటనా స్థలాని చేరుకొని వెంకయ్య మృత దేహాన్ని నదిలోకి బయటకు తీయించారు. అనంతరం మృతదేహానిన పోస్టుమార్టం నిమ్మితం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తికి గాయాలు

అద్దంకి : బైకును కారు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన పట్టణంలోని భవానీ సెంటర్‌లో సోమవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో అద్దంకి పట్టణంలోని భవానీ సెంటర్‌కు షేక్ అహ్మద్ గాయాలయ్యాయి. అహ్మద్ బైకుపై బస్టాండ్ వైపుకు వస్తుండగా హైదరాబాదు నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న కారు ఢీకొంది. దీంతో అహ్మద్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని క్షత గాత్రుడిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఒంగోలు తరలించారు.

ఎస్‌సి,ఎస్‌టి మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడిగా తుపాకుల

రేపల్లె : ఎస్‌సి,ఎస్‌టి మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడిగా రేపల్లె మండలం తుమ్మల పంచాయతీ పరిధిలోని నిర్మలనగర్‌కు చెందిన తుపాకుల సురేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా రెవెన్యూ అధికారి నుంచి సోమవారం నియామక పత్రం అందుకున్నట్లు సురేష్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కలెక్టర్, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు, మంత్రి మేరుగా నాగార్జున, బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌కు ఆయన కతజ్ఞతలు తెలిపారు.

నత్తనడకన నిర్మాణాలు

(మొదటిపేజీ తరువాయి)

అప్పుగా తెచ్చిన సొమ్ములపై వడ్డీ పెరుగుతోంది. తమ మాట నమ్మి గ్రామ స్థాయిలో ఈ పనులు చేపట్టిన వారికి ప్రజా ప్రతినిధులు, నేతలు సమాధానం చెప్పలేకపోతున్నారు. ఈ పనుల ద్వారా ఎంతో కొంత మిగులుతుంది అనుకున్న చిన్నాచితక నేతలు నష్టాలపాలై.. చిక్కుల్లో పడి గగ్గోలు పెడుతున్నారు. తమ ప్రభుత్వాన్ని తామే తిట్టుకునే పరిస్థితికి చేరుకున్నారు. ఏడాది కాలంగా ప్రతి నెల రెండు పర్యాయాలు ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణ పనులు త్వరితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు సమీక్షలు చేస్తూనే ఉన్నారు. జిల్లాలో భవన నిర్మాణాలు ఆశించిన రీతిలో జరగక పోవడానికి ప్రధాన కారణం బిల్లులు నిలిచిపోవడమే అయినప్పటికీ ఉన్నత స్థాయి నుంచి భవన నిర్మాణాల పనులు త్వరితంగా పూర్తి చేయాలని వస్తున్న ఒత్తిడి మేరకు కింద స్థాయి అధికారులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ భవనాలకు సంబంధించి రూ.22 కోట్ల మేర పెండింగ్ బిల్లులు రావలసి ఉంది.

బాపట్ల జిల్లాలో రెండేళ్ళ క్రితం 401 గ్రామ సచివాలయాల భవనాల నిర్మాణం కోసం శ్రీకారం చుట్టారు. ఇందుకు రూ.149.29 కోట్ల నిధులతో అంచనాలు రూపొందించారు. ఇందులో 86 భవన నిర్మాణాలు పూర్తి కాగా మరో 315 వివిధ దశల్లో ఉన్నాయి. బిల్లులు మాత్రం రూ.48.28 కోట్లు మాత్రమే విడుదల అయ్యాయి. రైతు భరోసా కేంద్రాలు రూ.69.53 కోట్ల అంచనాలతో 315 మంజూరు కాగా 50 భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 28 తుది దశలో ఉన్నాయి. 293 భవనాలు వివిధ దశల్లో ఉన్నాయి. వీటికి రూ.14.03 కోట్ల నిధులు మాత్రమే విడుదలయ్యాయి. జిల్లాలో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాలు రూ.60.65 కోట్ల అంచనాలతో 343 మంజూరయ్యాయి. ఇందులో 29 పూర్తయ్యాయి. 33 భవన నిర్మాణాలు తుది దశలో ఉన్నాయి. 281 ఆరోగ్య కేంద్ర భవనాలు పలు దశల్లో ఉన్నాయి. రూ.12.32 కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. పాల సేకరణ కేంద్ర భవనాలు (బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్) రూ.25.80 కోట్ల అంచనాలతో 136 మంజూరయ్యాయి. వీటిలో 44 భవనాల నిర్మాణాలు ప్రభుత్వ నిధులతో నిర్మించాల్సి ఉంది.మరో 99 భవనాలను అమూల్ సంస్థ నిర్మించాల్సి ఉంది. జిల్లా లోని కొన్ని మండలాల్లో స్థల సేకరణ పనులు మాత్రమే పూర్తి చేశారు.ఇప్పట్లో ఈ భవనాల నిర్మాణాలు ప్రారంభం అయ్యే పరిస్థితులు లేవు. వీటితో పాటు జిల్లాలో డిజిటల్ లైబ్రరీల కోసం రూ 23.72 కోట్ల అంచనాలతో 150 భవనాలు నిర్మించాల్సి ఉంది. కాని ఏ ఒక్కటి కూడా నిర్మాణానికి నోచుకోలేదు.ఈ ప్రభుత్వ హయాంలో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ లు కాని,డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలు జరిగే పరిస్థితులు ఏమాత్రం కనిపించడం లేదు.

శీలం శ్రీనివాసరెడ్డికి పితృవియోగం

కనిగిరి : మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచి , వైసిపి నాయకుడు శీలం శ్రీనివాసరెడ్డికి పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి సుబ్బారెడ్డి(65) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి ఎమ్మెల్యే బుర్రామధుసూదన్ యాదవ్ సుబ్బారెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు

పెంట్యాల సురేష్‌కు ఏలూరి అభినందనలు

ప్రజాశక్తి- మార్టూరు రూరల్ : సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని ఎం.ముప్పాళ్ళకు చెందిన పెంట్యాల సురేష్ తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమితు లయ్యాడు. అందులో భాగంగా సురేష్ ఇసుకదర్శి లోనిక్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్‌ను ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పోకూరి నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు మండవ వాసు, మాజీ సర్పంచి మండవ వెంకటేశ్వర్లు, నాయకులు మండవ వెంకట శివ, కరుణ అశోక్, శివ పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
గుంటూరు
Dop No 1/2021
కె. ప్రపూర్ణ ...పిటిషనరు
వర్సెస్
కె. సురేష్ ...రెస్పాండెంట్
To
కొలకాని సురేష్, తండ్రి రాజు, రామనగర్,
మార్టూరు గ్రామం మరియు మండలం,
బాపట్ల జిల్లా.
నోటీసు
ఇందు మూలంగా మీకు తెలిచేయునది ఏమనగా పై నెంబర్ పిటిషన్‌లో రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపిననూ తీసుకోవడంలేదు. కావున శ్రీ కోర్టు వారి ఆదేశాల మేరకు ఈ నోటీస్ జారీ చేయడమైనది. తేది. 28-04-2023 న ఉదయం 10.30 ని.లకు మీరు పై కోర్టు నకు స్వయముగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఆదేశాల మేరకు)
వాయిదా తేదీ 28-04-2023 ఇట్లు
పెద్దిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి
జమ్ము రామ్మోహన్ రాజు
న్యాయవాదులుజి
ఒంగోలు - గుంటూరు
Cell: 7780311143

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి- కర్లపాలెం

రంజాన్ సందర్భంగా షాదీషానాలో సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్నారు. తొలుత మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గుండ్రెడ్డి శివ, ఎంపిపి యారం వనజ, జడ్‌పిటిసి వేణుగోపాల్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ సీతారామరెడ్డి, ఉపాధ్యక్షుడు సుబ్బారావు, ఎంపిటిసి షేక్ ఆసిఫ్ ఆలీ, తాండ్ర సాంబశివరావు, లక్ష్మణ, కో ఆప్షన్ సభ్యులు అమీర్ బేగ్, ఉప సర్పంచి పఠాన్, యూత్ ప్రెసిడెంట్ ఏడుకొండలు, ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

రాధాకృష్ణన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

ఉపాధ్యాయ లోకానికి వన్నె తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ చిరస్మరణీయులని క్రైం డిఎస్‌పి జి. లక్ష్మయ్య తెలిపారు. రాధాకృష్ణన్ 48వ వర్ధంతి సందర్భంగా ఫరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యా వనరుల కార్యాలయం వద్ద రాధాకష్ణన్ విగ్రహానికి సోమవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ భారతీయ తత్వశాస్త్ర విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు సర్వేపల్లి అని తెలిపారు. ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి అత్యున్నత రాష్ట్రపతి పదవికి ఎదిగారన్నారు. భారతరత్న పురస్కారాన్ని అందుకున్న రాధాకృష్ణన్ రష్యా రాయబారిగా, యునెస్కో అధ్యక్షుడిగా వ్యవహరించి భారతీయుల సత్తా చాటారు. తన కుమార్తెకు బాపట్ల వాసి కామరాజు నరసింహారావుతో వివాహం జరిపించి రాధాకష్ణన్ బాపట్లకు వియ్యంకుడు అయ్యారన్నారు. బాపట్ల తో సర్వేపల్లి అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి సాయి బాబు, మల్లికార్జున, న్యాయవాది టి. భాస్కరరావు, సురేష్ పాల్గొన్నారు.

రోడ్డుపై పౌష్టికాహారం

ప్రజాశక్తి - రేపల్లె

రోడ్డుపై పడవేసిన పౌష్టికాహారం

రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తుంది. అయితే కొందరు పోషక ఆహారాన్ని రోడ్డు ప్రక్కనే పడేశారు. రాగి పిండి,జొన్న పిండి, అటుకుల ప్యాకెట్లు రోడ్డు ప్రక్కన పడేశారు. కొంత మంది వాటిని తీసుకుని అమ్ముకుంటున్నారు. పోషక లోపం సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం చేపడుతున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషక పథకం ఇలా రోడ్డు పాలు అవ్వడం గమనార్హం.

క్రికెట్ క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి -మేదరమెట్ల

ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి అండర్-23 మరియు సీనియర్ క్రికెట్ క్రీడాకారుల ఎంపికలు కోరిశపాడు మండల పరిధిలోని రావినూతల గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ ఎంపికలకు మొత్తం 35 మంది క్రీడాకారులు హాజరు కాగా 25 మందిని ప్రాబబుల్స్ ఎంపిక చేశారు. ఈనెల 19న పోటీలు నిర్వహించి 16 మందిని తుది జట్టును ఎంపిక చేస్తారని అసోసియేషన్ కార్యదర్శి కారుసాల నాగేశ్వరరావు తెలిపారు. ఈ ఎంపికల్లో కె. సుధాకర్, పి. శ్రీనివాస్, పి. బాబూరావు, సంయుక్త కార్యదర్శి బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య

ప్రజాశక్తి అద్దంకి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యం కావాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య తెలిపారు. బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమాన్ని స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా దేశంలో బిజెపి పాలన సాగుతుందన్నారు. దేశ ప్రకజలకు అనేక హామీలు ఇచ్చినట్లు తెలిపారు. ఒక్క హామీ కూడా అమలు కాలేదని తెలిపారు. ప్రజా సమస్యలను విస్మరించి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. పేదలకు సామాన్య ప్రజలు కు అండగా ఉండాల్సిన ప్రభుత్వం వారిపై మోయ లేనంత భారాలను మోపుతున్నట్లు తెలిపారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదన్నారు. పేదలకు విద్య,వైద్యం అందనంత స్థాయిలో ఉందన్నారు. అనంతరం ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, సిఐటియు మండల అధ్యక్షుడు జి. వెంకటరావు, సిపిఐ నాయకులు తన్నీరు సింగరకొండ, కార్మిక సంఘం నాయకులు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిలో మాట్లాడుతున్న సిహెచ్. గంగయ్య

ప్రచార భేరి పోస్టర్ ఆవిష్కరణ

రేపల్లె : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిపిఎం, సిపిఐ నాయకులు కోరారు. స్థానిక సిపిఎం కార్యాయలయంలో సిపిఎం, సిపిఐ నాయకుల ఉమ్మడి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేపల్లెలో ఈనెల 12న నిర్వహిస్తున్న ప్రచార భేరి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగంజనీయేలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. నిత్యవసరాల ధరలను రోజు రోజుకు పెంచుతున్నారు. బిజెపి కుట్రలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా పనిచేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ ఐక్యంగా ఉండి మోడీ ప్రభుత్వాని సాగనంపాలన్నారు. రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం చేస్తుందన్నారు. ప్రత్యేక హోదా, పోలవరానికి నిధులు, రాజధాని నిర్మాణం, రైల్వే జోన్, రాయలసీమ,ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని పార్లమెంట్ సాక్షిగా విభజన చట్టంలో హామీ ఇచ్చినట్లు తెలిపారు. వాటిలో ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. అనేక త్యాగాలు ద్వారా సాదించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అదానీ, జిందాల్, కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి కేంద్రం కుట్ర చేస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మెతక వైఖరి ఆవలంబిస్తూ ప్రజలను మోసం చేస్తున్నట్లు విమర్శించారు. మోడీ ప్రభుత్వం మతతత్వ ధోరణులను రెచ్చగొడుతున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యపై పై ప్రశ్నించ కుండా, ప్రజలు ఐక్యం కాకుండా చేయడానికి ఎక్కడికక్కడ మత కలహాలు, వివాదాలు సృష్టిస్తున్నట్లు తెలిపారు. మతాలు కులాలు, భాషా సంస్కృతితో కూడిన భారతదేశాని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి జి.బాలాజీ, సిపిఎం, సిఐపి నాయకులు కె.ఆశీర్వాధం, కెవి.లక్ష్మణరావు, బి.శ్రీనివాసరావు, పి.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రేపల్లెలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పిఏసిఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి బాపట్ల

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పిఏసిఎస్ ఉద్యోగులు సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోఆపరేటివ్ సొసైటీ ఎంప్లాయీస్ యూనియన్ బాపట్ల జిల్లా శాఖ గౌరవాధ్యక్షుడు సిహెచ్. మజుందర్ మాట్లాడుతూ జిల్లాలోని పిఏసిఎస్ ఉద్యోగుల సమైస్యలు దీర్ఘ కాలంగా పరిష్కారం కాలేదన్నారు. వేతన సవరణ, సంఘాలకు ఇన్ కంటాక్స్ టిడిఎస్‌జిఒ ఎం.ఎస్ 36 మరియు 90ని అమలు చేయలేదని తెలిపారు. దీంతో సమస్యలు ఉద్యోగులను వెంటాడుతున్నాయి. ఈ సమస్యలపై అనేక సార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా ప్రభుత్వ స్పందన కరువైందన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల వ్యవస్థ మనుగడ, ఉద్యోగుల భవిష్యత్ కోసం ఉద్యోగులంతా ఆందోళన బాట పట్టాల్సిన అవసరం ఉందన్నారు. పిఏసిఎస్‌లలో 50శాతం వాటాలను ప్రైవేటు వ్యక్తులకు,కంపెనీలకు రైతు భరోసా కేంద్రాలను పిఏసిఎస్‌లలో విలీనం చేస్తూ 1964 చట్టానికి చేసిన సవరణలను వెంటనే రద్దు చేయాలన్నారు. 36 జీవో, వేతనాలను, ఇతర బెనిఫిట్లను వెంటనే అమలు చేయాలన్నారు. 2019 ఏప్రిల్ 1 నుంచి కొత్త వేతన సవరణ చేయాలన్నారు. ధాన్యం సేకరణలో ఇబ్బందులను తొలగించాలన్నారు.టిడిఎస్‌లోని ఇబ్బందులను తొలగించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ సొసైటీ ఎంప్లాయీస్ యూనియన్ బాపట్ల శాఖ అధ్యక్షుడు పి.హనుమంతరావు ,ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరావు, కోశాధికారి ఆంజనేయులు, రాష్ట్ర సభ్యుడు మస్తాన్ రావు, కన్వీనర్ వై. బుచ్చయ్య చౌదరి , పిఏసిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న పిఏసిఎస్ ఉద్యోగులు

ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన

సిఐటియు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందర్

ప్రజాశక్తి-బాపట్ల

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికులు ఐక్య పోరాటాలతో తిప్పికొట్టాలని సిఐటియు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందర్ తెలిపారు. సిఐటియు బాపట్ల జిల్లా 8వ మహాసభ స్థానిక ఎన్‌జిఓ హోంలో శుక్రవారం నిర్వహించారు. మహాసభకు బి. తిరుమలరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మజందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి తాము అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికినట్లు తెలిపారు. అధికారం చేపట్టిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను తీసివేస్తున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బ్యాంకింగ్ ,పోస్టల్ ,రైల్వే, బిఎస్ఎన్ఎల్, రక్షణ రంగాన్ని ప్రైవేట్ వ్యక్తులు, కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెడుతూ దేశ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నట్లు తెలిపారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో రాష్ట్ర ప్రజలు ఐక్య పోరాటం, ప్రాణ త్యాగాలు చేసి సాధించు కున్నట్లు తెలిపారు. కొందరు ప్రజా నాయకులు తమ ఎమ్మెల్యే మంత్రి పదవులను తణప్రాయంగా వదులుకొని రాజీనామాలు చేసి విశాఖ ఉక్కును సాధించుకున్నటు తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షల మంది కార్మిక కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలోనున్న వైసిపి, ప్రతిపక్షంలోఉన్న తెలుగుదేశం పార్టీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను సమర్థిస్తున్నట్లు విమర్శించారు. ప్రజలు కార్మికులు ఐక్య పోరాటాలు చేసి తమ హక్కులు, చట్టాలను కాపాడుకోవాలన్నారు.

నూతన కమిటీ ఇదే

సిఐటియు నూతన కార్యవర్గం ఎన్నిక

సిఐటియు ఎనిమిదవ మహాసభ సందర్భంగా బాపట్ల టౌన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జంగం శామ్యూల్, అధ్యక్షుడిగా ఒ.లక్ష్మణరావు ఎన్నికయ్యారు. మరో 11 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ‍యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. కుమార్, ఎస్ .యోగానంద్, అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు నిరంజన్, వ్యవసాయ కళాశాల, గ్రామపంచాయతీ కార్మికులు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
మంగళవారం 18 ఏప్రిల్ 2023

పొగాకు కొనుగోళ్లను పరిశీలిస్తున్న ఆర్ఎం

రైతుల పక్షానే పొగాకు బోర్డు

ఆర్ఎం లక్ష్మణరావు

ప్రజాశక్తి-టంగుటూరు

పొగాకు రైతుల సంక్షేమం, వారి శ్రేయస్సు, గిట్టుబాటు ధరల కోసమే బోర్డు పని చేస్తుందని పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం లక్ష్మణరావు అన్నారు. సోమవారం స్థానిక కొండపి రోడ్డులోని పొగాకు బోర్డు, వేలం నిర్వహణ తీరును ఆర్ఎం పరిశీలించారు. ఈ ఏడాది సాగు విధానం, గిట్టుబాటు ధరలు, తదితర అంశాలపై రైతులతో చర్చించి వారికి పలు సూచనలు చేశారు. సోమవారం మండలంలోని కారుమంచి గ్రామానికి చెందిన రైతులు 824 బేళ్లను బోర్డుకు తేగా 792 బేళ్లను బయ్యర్లు కొనుగోలు చేశారు. అత్యధిక ధర రూ.200లు, అత్యల్ప ధర రూ.168లు, సరాసరి ధర 189.27 గా నమోదైనట్లు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో బోర్డు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది, పలువురు రైతు నాయకులు, పొగాకు రైతులు పాల్గొన్నారు.

జేసీని కలిసిన సర్వేయర్స్ అసోసియేషన్ నేతలు

జేసీని కలిసిన సర్వేయర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులును జిల్లా సర్వేయర్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక జెసి ఛాంబర్‌లో సోమవారం సంయుక్త కలెక్టర్‌ను కలిసిన వారు పుష్పగుచ్ఛం అందజేసి.. అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సర్వేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అరుణకుమార్ కోటి, కార్యదర్శి బాబూరావు గారు...రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాళం వెంకటేశ్వరరావు, విలేజ్ సర్వేయర్స్ యశ్వంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'కొండపి' సంగతి జగన్‌కు తెలుసు

- పార్టీ నిర్ణయించిన అభ్యర్థితో పనిచేయాల్సిందే..
- వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్తలు బిఎంఆర్, భూమన

ప్రజాశక్తి-టంగుటూరు

కొండపి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితికి సంబంధించిన సమగ్ర నివేదిక అంతా వైయస్ జగన్మోహన్‌రెడ్డి వద్ద ఉందని రాజ్యసభ సభ్యులు, ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాల వైసీపీ ప్రాంతీయ కోఆర్డినేటర్ బీద మస్తాన్ రావు, మూడు జిల్లాల ప్రాంతీయ కోఆర్డినేటర్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం స్థానిక బీ సైడ్ కాంప్లెక్స్‌లో కొండపి నియోజకవర్గ స్థాయి వైసీపీ క్యాడర్ సమావేశం పార్టీ ఇన్ఛార్జి వరికూటి అశోక్‌బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని తెలుసుకుని అధిష్టానానికి నివేదిక ఇచ్చేందుకు జగన్ దూతలుగా మాత్రమే తాము ఇక్కడికి వచ్చామన్నారు. కొండపి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పార్టీ పరిస్థితి గురించి జగన్‌కు తెలుసని, ప్రస్తుతం తాము టంగుటూరులోని ఈ గదిలో ఏమి చేస్తున్నామో, ఏమి తింటున్నామో కూడా తెలుసుకునే అత్యాధునిక సాంకేతిక నివేదిక సీఎం జగన్ వద్ద ఉందని చెప్పారు. జగన్ నిర్ణయించిన అభ్యర్థికి మద్దతు తెలపాల్సిందేనన్నారు. రానున్న 2024 సాధారణ ఎన్నికలలో ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయించిన కొండపి ఎమ్మెల్యే అభ్యర్థికి అందరూ మద్దతు తెలపాల్సిందే అని స్పష్టం చేశారు. విభేదాలు వీడి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కొండపిలో వైసీపీ అభ్యర్థిని గెలిపించి జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నిర్ణయాన్ని ఉల్లంఘించి అభ్యర్థికి ఎవరు వ్యతిరేకంగా పనిచేసినా క్రమశిక్షణ చర్యలు కూడా కఠినంగానే ఉంటాయని నియోజకవర్గ నాయకులను ప్రాంతీయ పరిశీలకులు సున్నితంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ జగన్ ఆదేశాల మేరకే నడుచుకుంటానన్నారు. తన తల్లి భౌతిక కాయాన్ని చూసేందుకు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిలో తమ స్వగ్రామం కారుమంచికి రావడమే తమ అదృష్టంగా భావిస్తున్నామని అశోక్ బాబు కొంత భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన వైసీపీ నాయకులతో విడివిడిగా సమావేశమై వారు చెప్పిన విషయాలను నమోదు చేసుకున్నారు. ఈ నివేదికను పార్టీ అధిష్టానానికి అందజేసి నియోజకవర్గంలో పార్టీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వైసీపీ ప్రాంతీయ కోఆర్డినేటర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రాంతీయ కో ఆర్డినేటర్లు

సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

మేయర్ సుజాత

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ ఉద్యోగులు, సిబ్బంది అంతా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని మేయర్ గంగాడ సుజాత సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని వివిధ సెక్షన్లను సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది అంతా వారి వారి సీట్లలో ఉంటున్నారా..? లేదా..? అని ఆరా తీశారు. ఫీల్డ్ వర్కు పేరుతో ఎక్కువ సీట్లు ఖాళీగా కనిపించడంతో వారికి ఫోన్ చేసి ఎక్కడ ఫీల్డ్‌లో ఉన్నారనే సమచారం అడిగి తెలుసుకున్నారు. మేయర్ మాట్లాడుతూ ప్రతి సెక్షన్‌ను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలని, వారి పని పూర్తి అయ్యేలా చూడాలని చెప్పారు.

సిబ్బందితో మాట్లాడుతున్న మేయర్ సుజాత

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్ఐ రామిరెడ్డి

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

పక్షవాతంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న గౌరిశంకర్ ఆచారికి స్థానిక ఎస్ఐ రామిరెడ్డి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన గౌరిశంకర్ ఆచారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామిరెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శివం ఫౌండేషన్ అధ్యక్షులు గొల్లపూడి హరి, నాయకులు బి.వాసు, హరి పాల్గొన్నారు.

పురస్కారం అందుకుంటున్న మద్దాళి మాధవరావు

'మద్దాళి'కి సిరివెన్నెల పురస్కారం

ప్రజాశక్తి-చీమకుర్తి

అభయకళారాధన అధ్యక్షులు మద్దాళి మాధవరావు సిరివెన్నెల సీతారామశాస్త్రి జీవన సాఫల్య పురస్కారం అందుకున్నారు. టిఎస్ఆర్ ఫౌండేషన్, నిఖిల్ చాంప్ అకాడమీ సంయుక్తంగా హైదరాబాదులోని మినీ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. మద్దాళి మాధవరావు వివిధ రంగాలలో అందించిన సేవలకు గుర్తింపుగా ఆదిశంకరాచార్య స్ఫూర్తి సేవా పురస్కారం కూడా అందజేశారు. కార్యక్రమంలో ముక్తల్ సిఐ ఏరుకొండ సీతయ్య, సామాజికవేత్త దాసరి రమ్య, వంశీకృష్ణ, సినీనటులు డాక్టర్ అహమ్మద్, లిటిల్ చాంప్స్ బుచ్చేశ్వరరావు, స్నేహ రామచంద్ర, కోటిపల్లి సాయి, గిరిష్మా పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బడుగు వెంకటేశ్వర్లు

కూలీలకు సమ్మర్ స్పెషల్ ప్రకటించాలి

ప్రజాశక్తి-పిసిపల్లి

ఉపాధి హామీ చట్టంలో పని చేస్తున్న ఉపాధి కూలీలకు సమ్మర్ స్పెషల్ ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పిసిపల్లి మండలం గుదేవారిపాలెంలో ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధి మేట్లు రేగుల శ్రీను, కొండరు శివేంద్రవర్ధనలక్ష్మి, మక్కెన నాగలక్ష్మి, వేణు, గంట సంపూర్ణ, రుద్రపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు

ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు కొనసాగుతున్నాయి. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 4వ రోజు సోమవారం స్థానిక భాగ్యనగర్ 4వ లైన్ లోని కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు ఎలక్ట్రికల్ వల్ల జరిగే అగ్ని ప్రమాదాలు, గ్యాస్ సిలిండర్ లీకై అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఏవిధంగా నివారించవచ్చునో ప్రదర్శన ద్వారా వివరించారు. విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఏమైనా విపత్తులు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్, జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్. వేణుగోపాల రావు, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి.శ్రీనివాసులు రెడ్డి, కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు, ఒంగోలు కేంద్ర అగ్ని మాపక సిబ్బంది పాల్గొన్నారు.

మంటలు ఆర్పుతున్న దృశ్యం

మట్టి పరీక్షలు చేయించుకోవాలి: ఏడీఏ

ప్రజాశక్తి-పొదిలి

వేసవిలో పంటలు లేని సమయంలో రైతులు తమ పొలాల్లో మట్టి పరీక్షలు చేయించుకోవాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు డి నిర్మల అన్నారు. సోమవారం మండలంలోని కంబాలపాడు గ్రామంలో రైతు భరోసా కేంద్రం నందు గ్రామ వ్యవసాయ సహాయకులకు మట్టి పరీక్ష సేకరణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పొదిలి మండల వ్యవసాయ అధికారి జైనులబ్దిన్, వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజన కార్మికుల యూనియన్

జిల్లా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఏపీ మధ్యాహ్నం భోజనం కార్మికుల యూనియన్ (సిఐటియు) ప్రకాశం జిల్లా నాలుగో మహాసభలు మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. జిల్లా అధ్యక్షులుగా తటవర్తి గురునాథం, ప్రధాన కార్యదర్శిగా పి.కల్పన, ఉపాధ్యక్షులుగా సుబ్బలక్ష్మి, పి.హనుమంతరావు, బి.రత్నమ్మ, రత్నకుమారి, సహాయ కార్యదర్శులుగా వై.పుల్లమ్మ, వి.బాలనాగమ్మ, లక్ష్మి, ఎం.మంజువాణి, ట్రెజరర్‌గా స్వాతి, కమిటీ సభ్యులుగా కాసింబి, యోగమ్మ, ఎం రామిరెడ్డి, వి సుబ్బమ్మ, దానమ్మ, డి.చెన్నమ్మ, మాణిక్యమ్మ, నరసింహులును మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం పథకంలో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులకు గ్రూప్ ఇన్సూరెన్స్‌ను కల్పించాలని, కార్మికులను రెగ్యులర్ చేయాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వేతనాలు వెంటనే ఇవ్వాలని, వంట ఉడకడానికి అవసరమైన వంట పాత్రలు, వెంటనే ఇవ్వాలని, వంట వండటానికి అవసరమైన గ్యాస్‌ను ప్రభుత్వమే ఇవ్వాలని పలు తీర్మానాలను మహాసభకు హాజరైన ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. తీర్మానాల అమలు కోసం భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పి కల్పన తెలియజేశారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, డీకేఎం రఫీ, పి రూబెన్, మాలకొండయ్య పాల్గొన్నారు.

కల్పన

గురునాథం

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఊసా వెంకటేశ్వర్లు

'ఉపాధి'ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర

ప్రజాశక్తి-సిఎస్‌పురం

ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని నల్లమడుగులలో వ్యవసాయ కూలీలతో ఆయన మాట్లాడారు. అనంతరం సంఘ సభ్యత్వం చేర్పించారు. కనీస వేతనం రూ.600కు పెంచి.. సంవత్సరానికి 200 రోజులు కల్పించాలన్నారు.

ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

స్థానిక పెద్ద నాగులవరం రోడ్డులో ఉన్న ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి 8 లక్షలు అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు సోమవారం మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ముస్లీం మైనార్టీ సంక్షేమనికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం ఈద్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేపీనాగార్జునరెడ్డి దుశ్శావాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు డాక్టర్ మక్బుల్ భాషా, ప్రముఖ వైద్యులు మౌలాలి, మున్సిపల్ కమీషనర్ గిరికుమార్, డిఈ సుభాని, ఏఈ ఆదినారాయణ, కౌన్సిలర్లు షేక్ మహ్మద్, కరీంసా,ముస్లిం మత పెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవాపురస్కార గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్ నందు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని పేద ప్రజలకు సామాజిక కార్యక్రమములు నిర్వహించి, వారికి ఆర్థిక సహాయ సహకారములు అందిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని దోర్నాల మండల సామాజిక కార్యకర్త, దోర్నాల మండల యన్‌హెచ్ఆర్‌సి ప్రెసిడెంట్ బుట్టి దిలీప్ కుమార్‌కి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవా పురస్కారమును నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ పైడి అంకయ్య, తెలంగాణ ఫోక్ సింగర్ స్వర్ణక్క అందజేసి శాలువాతో సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో బియస్‌పి నేషనల్ ప్రెసిడెంట్ నల్లా రాధాకష్ణ, రిటైర్డ్ అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ యమ్ యాదయ్య, యన్.హెచ్.ఆర్.సి ఉమెన్స్ ప్రెసిడెంట్ శశికళ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-దరిశి

స్థానిక గడియారస్తంభం సెంటర్‌లోని లంకోజనపల్లి రోడ్డులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని దరిశి నగరపంచాయితీ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య ప్రారంభించారు. సోమవారం నగరపంచాయితీ కమిషనరు వై మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ స్టీవెన్, టిడిపి నాయకులు శోభారాణి, దారం సుబ్బారావు, సందు కొండలు, సందు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు బస్‌పాస్‌లు పంపిణీ

ప్రజాశక్తి-దొనకొండ

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పొదిలి ఆర్‌టీసీ డిపో సిబ్బంది బి.వెంకటరామయ్య, మండల దివ్యాంగుల అధ్యక్షులు బచ్చలకూరి చిన్నకాశయ్య ఆధ్వర్యంలో బస్ పాస్ మేళా సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మొత్తం 50 మంది దివ్యాంగులకు ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఎంఈఓ ఎన్.సాంబశివరావు చేతుల మీదుగా బస్ పాస్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దివ్యాంగ నాయకులు బ్రహ్మానందరెడ్డి, యం.యోనా, బచ్చలకూరి, మరియదాస్, కె.వెంకటస్వామి, పి.సుధాకర్ పాల్గొన్నారు.

ఆటలతో ప్రశాంతత: ఎంపిడిఓ

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆటల ద్వారా చాలా ప్రశాంతత లభిస్తుందని ఎంపిడిఓ షేక్.జమీఉల్లా అన్నారు. సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని సింగరాయకొండ మండలంలో పంచాయతీరాజ్ క్రీడోత్సవాలను ఆయన ప్రభుత్వజూనియర్ కళాశాలలో ఇండోర్ స్టేడియంలో ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం ఒంగోలు డివిజన్ అధ్యక్షులు ఎస్‌కెఎం సుభాని, సింగరాజు మారుతీరావు, ఆర్.సైదులు, ఎస్‌కె.జహీర్ పాల్గొన్నారు.

మోడీ అనుసరిస్తున్న

ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

ప్రజాశక్తి-కనిగిరి

మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని సిపిఎం, సిపిఐ జిల్లా నాయకులు జివి.కొండారెడ్డి, వై.రవీంద్రబాబు తెలియజేశారు. స్థానిక దర్శి చెంచయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 14 నుంచి నెలాఖరు వరకు ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. 24న ప్రచారభేరి బహిరంగ సభను నిర్వహించటం జరుగుతుందని, జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్, సిపిఎం కనిగిరి పట్టణ నాయకులు పిసి కేశవరావు, కొండలరావు, సిపిఐ కనిగిరి మండల కార్యదర్శి జిపి రామారావు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేంద్ర, పవన్‌కళ్యాణ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు డి.సునీత పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్‌కు వృద్ధుల తరలింపు

ప్రజాశక్తి-కనిగిరి

కంటి ఆపరేషన్‌కు వెళుతున్న వృద్ధులు

కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో ఆదివారం కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్యశిబిరం నిర్వహించగా 905 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారిని ఆప రేషన్‌లకు ఎంపిక చేయటం జరిగిం ది. వారిలో 113 మందిని మొదటి విడతగా రెండు ప్రత్యేక వాహనాల్లో గుంటూరు శంకర నేత్రాలయంకు తరలించారు. ఆపరేషన్ అనంతరం వారు 19న కనిగిరికి తిరిగి చేరుకుంటారని క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. రెండవ విడత 19న కంటి ఆపరేషన్‌లకు 2 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయటం జరిగిందని పేర్కొన్నారు.

ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ వాడల పద్మ ఆధ్వర్యంలో సోమవారం ఎల్‌వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ ద్వారా మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు వంద మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సంధర్భంగా కంటి వైద్యులు కంటిలో శుక్లాలు, మసకలు ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్‌లు చేయిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాడాల పద్మ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా యర్రగొండపాలెం పట్టణంలోని యాపిల్ స్కూల్ నందు సోమవారం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అగ్ని మాపక శాఖాధికారి బి హారీష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అగ్ని మాపక సిబ్బంది సిహెచ్ కాశి విశ్వనాథ్, వి వెంకటేశ్వర్లు, సిహెచ్‌వి రవిబాబు, డి పీరావలి, డి వెంకటేశ్వర్లు, ఎం తార్యా నాయక్, బి రాంజీ నాయక్, బి ఆంజనేయులు, డి ఆంజనేయులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఈనెల 21న యర్రగొండపాలెం పట్టణంలో జరిగే టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర పరిశీలకులు, రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు బి గంగరాజు కోరారు. సోమవారం దోర్నాలలోని టిడిపి కార్యాయలంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా బి గంగరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలను యర్రగొండపాలేనికి తీసుకురావాలన్నారు. చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భట్టు సుధాకర్‌రెడ్డి, జడి లక్ష్మయ్య, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, మాబు, ఇస్మాయిల్, సత్యనారాయణ, చంటి, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

వెంగళాపురంలో 'జగనన్నే మా నమ్మకం'

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని వెంగళాపురం, వడ్డెపాలెం గ్రామాలలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, మురుగుమ్మి ఎంపిటిసి చెరుకూరి సతీష్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో పిసిపిల్లి ఎంపిపి అత్యాల జఫన్య, వైస్ ఎంపిపి బండారు రామక్రిష్ణ, మాజీ వైస్‌ఎంపిపి డబ్బుకొట్టు మహేష్‌నాగ్, నాయకులు పొన్నాలరావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న రైతుసంఘం నాయకులు

రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకొని ఆన్‌లైన్‌లో నమోదు అయి ఉన్న వారి పేర్లను తొలగించి భూమిలేని నిరుపేదలకు ఆ వ్యవసాయ భూములను కేటాయించాలని కోరుతూ ఏపీ రైతు సంఘం పశ్చిమ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఉపకలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం పశ్చిమ ప్రకాశం జిల్లా అధ్యక్షులు గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం పట్టణం మరియు మండల పరిధిలోని రాయవరం, ఇడుపూరు, పెద్దనాగులవరం, బొందలపాడు, చింతకుంట్ల, వేమలకో తదితర గ్రామాల్లో ఖాళీగా ఉన్న వ్యవసాయ భూములను ఆయ గ్రామాలకు చెందిన విఆర్ఓల సహకారంతో అధికార పార్టీ నాయకులు అక్రమంగా ఆన్లైన్ లో నమోదు చేయించుకుని తమ అనుభవంలోఉంచుకోని సంవత్సరాలు గడుస్తూన్న ఆక్రమార్కుల చెర నుండి ఈ ప్రభుత్వ భూములను రెవిన్యూ అధికారులు ఇప్పటి వరకు స్వాధీనం చేసుకోకపోవడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ ఆక్రమ ఆన్‌లైన్ వ్యవహారంలో 16 మంది విఆర్ఓలను సస్పెండ్ చేసి విశ్రాంత తహశీల్దార్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి చేతులు దలుపుకున్నారే తప్పభూస్వాములకు, అధికార పార్టీకి చెందిన నాయకులకు అప్పన్నంగా కేటాయించిన ప్రభుత్వ భూములను తిరిగి ప్రభుత్వం తీసుకోకపోవడం దారుణమన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రంను ఉప కలెక్టర్ సేతు మాధవన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొగ్గు రామిరెడ్డి, గంగిరెడ్డి రాజశేఖర్, షేక్ నబీరసూల్, వెంకటేశ్వరెడ్డి, మహేశ్వరరెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

'క్రోమా'లో 16 వేల ఉత్పత్తులు

సిఇఒ అవిజిత్ మిత్రా వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టాటా గ్రూపుకు చెంది ఎలక్ట్రానిక్స్ రిటైలర్‌గా నిలిచిన క్రోమాలో 550కి బ్రాండ్లకు చెందిన 16 వేల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నట్లు క్రోమా ఇన్ఫినిటీ రిటైల్ లిమిటెడ్, ఎమ్‌డి, సిఇఒ అవిజిత్ మిత్రా పేర్కొన్నారు. ఎపిలో తమ కార్యకలాపాలను విస్తరించటంలో భాగంగా మదనపల్లె, ఒంగోలు మరియు విజయవాడలలో తమ స్టోర్‌లను ప్రారంభించామన్నారు. తమ స్టోర్‌లో టివిలు, స్మార్ట్‌ఫోన్లు, డిజిటల్ ఉపకరణాలు, కూలింగ్ సొల్యూషన్స్, గృహోపకరణాలతో పాటుగా ఆడియో సంబంధిత యాక్ససరీలు ఉంటాయన్నారు. ఒంగోలు స్టోర్ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ ఏడు రోజులూ తెరిచి ఉంటుందని, జిల్లా ప్రజలు తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్రోమా ఒంగోలు మార్కెటింగ్ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సిఐటియు నాయకులు

కార్మికులను విధుల్లోకి తీసుకోకపోతే ఆందోళన ఉధృతం: సిఐటియు

ప్రజాశక్తి-పామూరు

తొలగించిన స్వచ్ఛభారత్ కార్మికులను విధుల్లోకి తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సిఐటియు మండల కార్యదర్శి కె. మాల్యాద్రి అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం షేక్ అల్లాబక్షు అధ్యక్షతన జరిగింది. నిరసన కార్యక్రమంలో సిఐటీయు నాయకులు మహాదేవయ్య కార్మికులు, బాలచెన్నయ్య, డి చెన్నమ్మ, సుజాత, చెన్నమ్మ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

చెత్త సంపద స్థలాన్ని కాపాడాలని వినతి

ప్రజాశక్తి-పామూరు

చెత్తసంపద స్థలానికి కేటాయించిన మీసాల కుంట సర్వేనెంబర్ 347/2 ఆరెకరాల 50 సెంట్లు ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి కాపాడాలని సిపిఎం నాయకులు తహసిల్దార్ జ్వాలా నరసింహారావుకు వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో నాయకులు కె. మాల్యాద్రి, షేక్ మస్తాన్, మహాదేవయ్య, గౌస్‌బాష పాల్గొన్నారు.

చదువులో రాణించాలి: ఎంఇఒ

ప్రజాశక్తి-దరిశి

విద్యార్థులు పైతరగతులకు వెళ్ళి బాగా చదివి రాణించాలని స్థానిక ఎంఇఒ కాకర్ల రఘురామయ్య సూచించారు. సోమవారం స్థానిక నారాయణ విద్యాసంస్థలలో ఆరోతరగతికి వెళుతున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెలెబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఎజిఎం పెద్దిరెడ్డి, ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-దరిశి

విద్యార్థులు ప్రశ్నించేతత్వం అలవర్చుకొని విజ్ఞానం పొందాలని జనవిజ్ఞానవేదిక జిల్లా బాధ్యులు చిరుగుపాటి చిన్నాజీ అన్నారు. ఆదివారం రాత్రి ప్రశాంత విద్యాసంస్థ వార్షికోత్సవ వేడుకలు స్కూల్ కరస్పాండెంట్ ఎస్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఎంఇఒ కె రఘురామయ్య, డాక్టర్ బి.కోటిరెడ్డి, ఖాదర్‌మస్తాన్, ఎ.రంగారావు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి-పెద్దారవీడు

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని చట్లమిట్ల గ్రామంలో మా భవిష్యత్తు జగనన్నే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సమక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. గృహ యజమానుల అనుమతితో స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పాలిరెడ్డి కష్ణారెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రచగొర్ల వెంకటసుశీల, పిచ్చయ్య యాదవ్, మండల సచివాలయ కన్వీనర్ ఏరువ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచులు బలుసుపటి నాగరాజు, పొందుగల వెంకటరెడ్డి, మూల వెంకటరమణరెడ్డి, ఎంపిటిసిలు పోటు గంగయ్య, గొదపు చంద్రబాబు, సోషల్ మీడియా మండల కన్వీనర్ శొంఠి నాగార్జునరెడ్డి, వైసిపి నాయకులు వజ్రాల ఆదిరెడ్డి, రెల రమణరెడ్డి, తిరుమలనాథస్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ దుద్దెల వెంకటరెడ్డి, బొచ్చు వెంకటేశ్వర్లురెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గహసారథులు పాల్గొన్నారు.

స్టిక్కరు అంటిస్తున్న మంత్రి సురేష్

ఇంకొల్లులో భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భూసార పరీక్షలపై శిక్షణ

ప్రజాశక్తి - రేపల్లె

మండల పరిధిలోని ఉప్పూడి రైతు భరోసా కేంద్రం వద్ద భూసార నమునా పరీక్షలకు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఓ విజయబాబు మట్టి నమూనాల సేకరణ గురించి అవగాహన కల్పించారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల తన పొలం ఏపంట సాగుకు అనువుగా ఉంటుందో తెలుస్తుందన్నారు. భూమి రకాలు, ప్రాముఖ్యత, భూసార పరీక్ష పటం, భూమి సారవంతాన్ని, భూమి పరీక్షలో భాగంగా మట్టి నమూనాల సేకరణ, పరీక్షించు పద్ధతి, భూసార పరీక్షా ఫలితాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులు పాల్గొన్నారు. **ఇంకొల్లు రూరల్ :** ఇంకొల్లు-1 రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయలకు మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పర్చూరు, సహాయ వ్యవసాయ సంచాకులు ఎన్.మోహనరావు, ఎంపిఎఒపి వేణుగోపాల్ మాట్లాడుతూ భూసార పరీక్షలు, మట్టి నమూనా సేకరణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు. **పర్చూరు :** స్థానిక మార్కెట్ యార్డ్ లోని రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయలకు మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్చూరు, సహాయ వ్యవసాయ సంచాకులు ఎన్. మోహన రావు, ఎంఇఎఎస్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ భూ సార పరీక్ష ఆవశ్యకతను, దాని వల్ల కలిగే లాభాలు, మట్టి నమూనా సేకరణ వివిధ దశలు, మట్టి నమూనా సేకరణ లో తప్పనిసరిగా తీసుకోవలిసిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు. **మద్దిపాడు :** మండల పరిధిలోని విఎఎలకు భూసార పరీక్షలు, మట్టినమునా సేకరణపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఓ రమేష్ బాబు మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ వల్ల కలిగే లాభాలు, భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు.భూమి రకాలు, ప్రాముఖ్యత, భూసార పరీక్ష పటం, భూమి సారవంతాన్ని, భూమి పరీక్షలో భాగంగా మట్టి నమూనాల సేకరణ, పరీక్షించు పద్ధతి, భూసార పరీక్షా ఫలితాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

బుక్ డిపాజిట్ కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-సంతమాగులూరు

బుక్ డిపాజిట్ సెంటర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బొమ్మల కోటేశ్వరి తెలిపారు. మండల పరిధిలోని సజ్జాపురం, బండి వారి పాలెం, మిన్నేకల్లు గ్రామాలలో సంతమాగులూరు శాఖ గ్రంథాలయానికి అనుబంధంగా ఏర్పాటు చేసిన బుక్ డిపాజిట్ కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బొమ్మల కోటేశ్వరి మాట్లాడుతూ బుక్ డిపాజిట్ సెంటర్‌లో ప్రతిరోజు దినపత్రికలతో పాటు మంచి విజ్ఞానాన్ని సమకూర్చే పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. వీటితో విద్యార్థులు, మహిళలకు, చిన్నారులకు ఎంతో ఉపయోగమన్నారు. ఈ పాటికే మండలంలో 7 బుక్ డిపాజిట్ కేంద్రాలను ప్రారంభించినట్లు గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు అనంతవరపు మార్తమ్మ, పూండ్ల అనిల్, మాజీ సర్పంచి తేలప్రోలు వెంకట్రావు, బుక్ డిపాజిట్ కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

సంతనూతలపాడు రూరల్ మండల పరిధిలోని గురవారెడ్డిపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను డూమా పీడీ కె. శీనారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోజువారీ కూలీ రూ.272 వచ్చేలా కూలీలకు పనులు కల్పించాని సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామ సర్పంచి విజయలక్ష్మి ఆధ్వర్యంలో కూలీలకు హాట్ బాక్సులు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వెంకటస్వామి. ఎపిఓ వాసంతి, కూలీలు పాల్గొన్నారు.

సుబ్బమ్మకు టిడిపి నాయకుల నివాళి

హనుమంతునిపాడు : మండల పరిధిలోని ముప్పాళ్లపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గూడూరి సుబ్బమ్మ గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్యామల వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షుడు దిరిశనం హనుమారెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, మూరక వెలుగొండస్వామి, కూడలి దశరధ, పెరుమాళ్ళ బాలచెన్నయ్య, కోటికల బాల బాదుర్ల, బొప్పారాజు పరశురాం, దమ్ము రామానాయుడు, గోర చిన్నరంగనాయకులు, సానికొమ్ము సుబ్బారెడ్డి, అంద్రా కనకరాజు, చిన్నయ్య, నెహెమ్యా తదితరులు సబ్బమ్మ మృతదేహాన్ని సోమవారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

'ఐకిడ్స్'లో వార్షికోత్సవ వేడుకలు

కనిగిరి : కనిగిరి పట్టణంలోని ఐకిడ్స్ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ షరీఫ్,డైరెక్టర్ రజియా ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. అనంతరం యుకేజి, 6వతరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, హనుమంతునిపాడు ఎస్ఐ కృష్ణపావని, ఉపాధ్యాయులు షేక్ సందాని, శిరీషా, శ్రీదేవి, జెరీనా,ఏసు,డ్యాన్స్ మాస్టర్ డానీ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

భట్టిప్రోలు : మండల పరిధిలోని అద్దేపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న డాక్టర్ అంబేద్కర్ జయంత్సోవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన, ఆటలు,పాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు అందజేశారు. సోమవారం ముగింపు సభ నిర్వహించారు. సభలో సిఐటియు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ అనగారిని వర్గానికి అండగా నిలిచిన వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. కుల వివక్షను రూపుమాపేందుకు దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివికెపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కష్ణమోహన్, కెవిపిఎస్ నాయకుడు జి.సుధాకర్, ఎస్ఎఫ్ఐ నాయకుడు పి.మనోజ్, అంబేద్కర్ యూత్ సభ్యుడు దాసరి కిరణ్ పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - కర్లపాలెం

స్త్రీ శక్తీ భవన నిర్మాణానికి సహకరించాలని కోరుతూ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సిహెచ్.ధనలక్ష్మి అధ్యక్షతన స్పందన కార్యక్రమంలో తహశీల్దారు కేసవ నారాయణకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య సభ్యులు మాట్లడుతూ మండల సమాఖ్యలో 1,398 సంఘాల పరిధిలో 14,550 సభ్యులు ఉన్నట్లు తెలిపారు. 236 సర్వే నంబరులో స్త్రీ శక్తీ కార్యాలయము నిర్మాణం కోసం గతంలో కేటాయించినట్లు తెలిపారు. అప్పటి ఎంపీ శ్రీరాంమాల్యాద్రి, అప్పటి ఎమ్మెల్యే కోనా రఘుపతి అంబేద్కర్ జయంతి సందర్భంగా 14.4.2016 భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అయితే ఆ స్థలం ఆక్రమణకు గురైనట్లు తెలిపారు. ఫలితంగా ఇప్పటి వరకూ భవన నిర్మాణం జరగలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిన 236 సర్వే నంబరులో 10 సెంట్ల స్థలానికి స్త్రీ శక్తీ భవనానికి కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాసరెడ్డి, మండల సమాక్య సెక్రెటరీ డి.నాగలక్ష్మి ,కోశాధికారి నసీమా , సమాఖ్య ప్రతినిధులు ఎ.శివకుమారి ,శ్రీలక్ష్మి, కె.లక్ష్మి మర్తమ్మ,శివపార్వతి , మంజుల,భార్గవి వీరమ్మ ,నసీమా పాల్గొన్నారు .

తహశీల్దారుకు వినతి

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి- అద్దంకి

అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక కేంద్రం అధికారి కె. సునీల్ తెలిపారు. శింగరకొండ గురుకుల పాఠశాలలో అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదం చిన్నదైనప్పటికీ నిర్లక్ష్యం చేయకుండా మంటలను అదుపు చేస్తే ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చునని తెలిపారు. అనంతరం అగ్ని ప్రమాదాలు సంబంధించిన తీసుకోవాల్సిన చర్యల గురించి డెమో ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రేపల్లె :** అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి సాంబశివరావు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా స్థానిక వివేకానంద విద్య విహార్ స్కూల్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదం సమయంలో తీసుకోవాల్సి జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఎం.నాగేశ్వరరావు, జి.కోటేశ్వరరావు, పాండురెడ్డి, ఎన్.నాగరాజు, పి.హరిబాబు, సాయికష్ణారెడ్డి, వెంకటేష్, వీరకుమార్, నాగార్జునరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లుకు ఎస్పి నివాళి

ప్రజాశక్తి- బల్లికురవ

అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తన్నీరు వెంకటేశ్వర్లు సోమవారం గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని బల్లికుర మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి తరలించారు. బాపట్ల ఎస్పి వకుల్ జిందాల్ వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లుకు నివాళులర్పించిన వారిలో చీరాల డిఎస్‌పి పి.శ్రీకాంత్, బాపట్ల డిఎస్‌పి ఎ. శ్రీనివాసరావు , ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సంతమాగులూరు సిఐ లక్ష్మణ్, అద్దంకి ఎస్ఐఎం.రోశయ్య , బల్లికురవ ఎస్ఐ వేమన , సంతమాగులూరు ఎస్ఐ శివకుమార్ ఉన్నారు. అనంతరం పోలీసు లాంఛనాలతో తన్నీరు వెంకటేశ్వర్లు మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించినారు. మృతుడు వెంకటేశ్వర్లు 1993లో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరాడు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న ఎస్పి వకుల్ జిందాల్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

ప్రజల సంపద కార్పొరేట్లకు ధారాదత్తం

- సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్
- గిద్దలూరులో వామపక్షాల ప్రచారభేరి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

కేంద్ర ప్రభుత్వం ప్రజల సంపదంతా కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి.హనీఫ్ విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారభేరి కార్యక్రమంలో సోమవారం గిద్దలూరులో నిర్వహించారు. హనీఫ్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య తగ్గిస్తానని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రజలను పక్కదారి పట్టించే పద్ధతిలో మతపరమైన ప్రచారంతో ప్రజల మధ్య విభజన తెస్తున్నారని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై వామపక్షాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నామని, ఈ ప్రచారంలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.ఆవులయ్య, డి.దానం, డి.శ్రీను ఎం.వెంకట్, గాలయ్య, అల్లూరిస్వామి, వై.రమేష్ పాల్గొన్నారు.

అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్పందనలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో "డయల్ యువర్ కలెక్టర్ ", "స్పందన" కార్యక్రమాలలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని స్పష్టం చేశారు. స్పందన అర్జీలను నిర్దిష్ట గడువులోపు సహేతుకంగా పరిష్కరించాలని ఆయన తెలిపారు. "జగనన్నకు చెబుదాం" అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని చెప్పారు.

డయల్ యువర్ కలెక్టర్‌కి విశేష స్పందన

తొలుత డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్‌లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, డిఆర్‌ఓ ఆర్.శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ ఎంఎవిఎస్ లోకేశ్వరరావు, పిఎ టు స్పెషల్ కలెక్టర్ చెన్నయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఉమాదేవి, హేలా షారోన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలీసు స్పందనకు 30 వినతులు

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం 'స్పందన' కార్యక్రమం నిర్వహించారు. పిటీషనర్ లతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను స్వయంగా జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఎస్పీ వారి సమస్యలు క్షుణంగా విని, ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. స్పందనలో ఫిర్యాదు చేసిన వ్యక్తి పదేపదే పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉండకూడదని, పోలీస్ అధికారులే స్వయంగా బాధితుల వద్దకు వెళ్ళి విచారించి సకాలంలో చట్టపరిధిలో ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చెయ్యాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలతో 30 మంది ఫిర్యాదుదారులు జిల్లా ఎస్పీకి వారి సమస్యలు విన్నవించుకున్నారు. అడిషనల్ ఎస్పీ పి.మహేష్, స్పందన ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య సిబ్బంది పాల్గొన్నారు.

సమస్య వింటున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

ఐనముక్కలలో బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హరిక ఆధ్వర్యంలో ఐనముక్కల గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు సోమవారం బోరు వేయించారు. యుద్ధ ప్రాతిపదికన మోటారు నిర్మించి మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ఎంపిపి దర్శనం నాగయ్య, వైసీపీ నాయకులు గుమ్మా యల్లేష్, గొబ్బూరి దానం తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు న్యాయం చేస్తాం..

రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

సాంకేతిక సమస్యల కారణంగా ప్రభుత్వ పథకాలకు దూరమైన వారికి తగు న్యాయం చేస్తామని రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హామీ ఇచ్చారు. సోమవారం పెద్దదోర్నాల మండలంలోని చిన్న గుడిపాడు గ్రామంలో పర్యటించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అవి అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆ వీధులలోని ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పూర్తి స్థాయిలో జరుగుతుండడంతో ప్రతి గడపలోనూ ప్రజలు తమను ఆప్యాయంగా ఆహ్వానిస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక రకాల పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటా లబ్ధి చేకూరిందన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ సంక్షేమం దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని కొనియాడారు. తాను రాష్ట్ర మంత్రినైనప్పటికి నియోజకవర్గంలోని ప్రజలకు ఎక్కువగా అందుబాటులో ఉంటున్నారు. ఎన్నికల హామీలను ఇప్పటికే 95 శాతం నెరవేర్చామని తెలిపారు. ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించారు కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, పవన్ కుమార్, జోగి వెంకట నారాయణ, గుమ్మా యల్లేష్, చంద్రకాంత్ నాయక్, పిచ్చయ్య, అల్లు ఆంజనేయరెడ్డి, పిఆర్ డిఈ సుబ్బారెడ్డి, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఓ నాసర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

ఘనంగా ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఆధ్వర్యంలో స్థానిక పాటిబండ్ల గోపాల స్వామి కళ్యాణ మండపంలో సోమవారం రాత్రి ఇఫ్తార్ విందు నిర్వహించారు. కార్యక్రమం లో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ కపిల్ బాషా, మంత్రి శ్రీనివాసులు, కొఠారి నాగేశ్వరావు, వైవి సుబ్బారావు పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టీడీపీ అధినేత నారా చంద్రబాబు ఈ నెల 21న యర్రగొండపాలెం రానున్నారు. ఇదే ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొననున్నారు. అందులో భాగంగా యర్రగొండపాలెంలో బహిరంగ సభ నిర్వహించబోతున్నారు. ఇందుకోసం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరావులు రాళ్ళవాగు సమీపంలో 10 ఎకరాల ప్రైవేటు స్థలాన్ని తీసుకున్నారు. సోమవారం విజయవాడ నుండి వచ్చిన టిడిపి నాయకులు స్థలాన్ని పరిశీలించి, సభ స్టేజీ నిర్మాణంపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, శనగా నారాయణరెడ్డి, మంత్రు నాయక్, షేక్ మస్తాన్‌వలి, షేక్ చిన్నవలి, గురిజేపల్లి జిలాని, తోటా మహేష్ నాయుడు, బోడా శ్రీశైలపతి నాయుడు, బోడా చెన్న వీరయ్య, కందుల నారాయణరెడ్డి, వెంకట్రావు, పాములు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యన్నపాత్రుడి ప్రత్యేకపూజలు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మండలంలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన త్రిపురాంతకేశ్వర స్వామి, శ్రీమత్ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయాల్లో సోమవారం టిడిపి రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు విశ్వం ప్రసాద శర్మలు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మేకల బాలరాజు, మండల సీనియర్ నాయకులు పూట్ల వెంకటేశ్వర్లు, అల్లూరి రెడ్డి పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ప్రజల నుండి వచ్చేస్పందన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల కలెక్టర్ లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పేద ప్రజలు సమస్యల పై పదే పదే తిరగకుండా స్పందన అర్జీలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో స్పందన అర్జీలను ప్రభుత్వం విధించిన గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. స్పందన అర్జీలు అధికారులు పరిష్కరించడగ్గవి రెండు రోజుల్లో పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సోమవారం తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.జిల్లాలో జగనన్న కు చెబుదాము పోర్టల్ లో వచ్చే అర్జీలు అధికారులు ప్రతి రోజు పరిశీలించాలన్నారు. జగనన్నకు చెబుదాము అర్జీలను ముఖ్య ప్రణాళిక అధికారి పర్యవేక్షణ చేయాలని అన్నారు. జిల్లాలో త్వరలో గ్రామ దర్శిని కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.గ్రామ దర్శిని కార్యక్రమంలో గ్రామ స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులు వివరాలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, సి.పి.ఓ భరత్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్,పశు సంవర్ధక శాఖ జె.డి హనుమంతరావు, మత్స్య శాఖ జె.డి సురేష్, పౌర సరఫరా ల శాఖ డి.ఎస్.ఓ విలియమ్స్,డి.ఎం శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

కలెక్టరేట్ వద్ద సహకార ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో పని చేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రా ష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జిల్లా యూనిట్ గౌరవాధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద సహకార సంఘాల ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లో పనిచేస్తున్న ఉద్యోగులకు 2019 మార్చి 1న జీవో 36 విడుదల చేసి అమలుకు ఆదేశించిందన్నారు. జీవో 36 విడుదలై నాలుగేళ్ళు అవుతున్నా అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ఆర్‌టి నెంబర్ 1533 ప్రకారం సహకార సంఘాల ఉద్యోగులకు ప్రతి ఐదు సంవత్సరాలకు వేతన సవరణ జరపాల్సి ఉండగా, 2019 లో వేతన సవరణ ఇప్పటికీ పెండింగ్‌లో ఉందన్నారు. 2019 వేతన సవరణ వెంటనే చేయాలని కోరారు. యూనిట్ అధ్యక్షులు ఆర్.సత్య శివశంకర్ మాట్లాడుతూ పిఎసిఎస్‌లలో 50 శాతం వాటాలు ప్రైవేట్ వ్యక్తులు, కంపెనీలకు ఇస్తూ పిఎసిఎస్‌లను రైతు భరోసా కేంద్రాల్లో విలీనం చేస్తూ 1964 చట్టానికి చేసిన సవరణను రద్దు చేయాలన్నారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో జిల్లా యూనిట్ ప్రధాన కార్యదర్శి పి.రామాంజిరెడ్డి, కోశాధికారి బి.కర్తీక్ రెడ్డి, కన్వీనర్ కె.రామిరెడ్డి, స్టేట్ కమిటీ మెంబర్ ఎస్.కృష్ణ చైతన్య, ఉప కార్యదర్శులు ఆర్.రమణారెడ్డి, ఎస్.సురేష్, కార్యవర్గ సభ్యులు బి.బాలాజి, సిహెచ్‌కెఎస్ఎం ప్రసాదరావు, ఏ.అంజిరెడ్డి, పి.శ్రీనివాస రెడ్డి, పివి రమణయ్య, పవన్ కుమార్, సందీప్, ఏ.రాజేష్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సహకార ఉద్యోగులు